విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 09 నవంబర్ 2025

# హలో దళిత చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ ..

రాయదుర్గం, నవంబర్ 8 (అనంత ప్రభ)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య అన్న మాదిగ ఆదేశాల మేరకు శనివారం రాయదుర్గం పట్టణం నందు దళితుల ఆశా జ్యోతి, భారతదేశ పౌరుల హక్కుల ప్రధాత భారత దేశ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ సాకే గురుమూర్తి మాదిగ అన్నగారి మరియు మరియు జిల్లా నాయకులు ఆలూరు గంగాధర కొత్తపల్లి గోవిందు. రాయదుర్గం తాలూకా అధ్యక్షులు వన్నూరు స్వామి మరియు ఉసురుపాటి బ్రహ్మయ్యఅన్న కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో " హలో దళిత –ఛలో డిల్లీ " కర పత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపడానికి ఎంఎం ఐఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానే పల్లె మద్దానప్ప మరియు ఎఎల్డి బిఎస్పి రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ హలో ఉలిగెప్ప తాలూకా అధ్యక్షులు రమేష్ లు పాల్గొనడం జరిగింది కరపత్రాలు ఆవిష్కరించడం అనంతరం మద్దానప్ప గారు మాట్లాడుతూ ఆయన భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌ:జస్టిస్ బి.ఆర్ గవాయి గారిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాట్లాడుతూ ఈ అనాగరిక చర్య ను ప్రతి ఒక్క భారతీయుడు ఖండించాలని, ఆ అనాగరికుడు , ఆర్ఎస్ఎస్ భావజాలంతో మనువాద చంకనెక్కి సనాతన ధర్మం పేరిట విచ్చల విడిగా ప్రవర్తించిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మనువాద భావజాలంతో ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో లౌకిక వాదాన్ని, సమానత్వాన్ని తీసి వేసి సనాతన ధర్మాన్ని,మనువాదాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నది. నిన్నగాక మొన్న జరిగిన మహిళల ప్రపంచ కప్ క్రికెట్ లో జెమిమా రోడ్రిక్స్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ జీసెస్ దయ వలనే ఇంత బాగా అడగలిగాను, జీసస్ కు థాంక్స్ చెపుతున్నాను అని ఎంతో వేదనతో ఏడ్చింది. దళిత మహిళగా ఆమె ఆ స్థాయికి రావడానికి ఎంత వివక్షకు గురి అయిందో,ఎన్ని అవమానాలు నీ ఎదురుకుందో ఆమె ఆ మాటలు అన్నందుకు మనువాదులు సోషల్ మీడియాలో ఆమెను బూతులు తిడుతూ, హేయంగా మాట్లాడుతూ ఎంత ట్రోలింగ్ చేశారో మనం చూసాం. అలాగే హర్యానా లో దళిత ఐపిఎస్ అధికారి డ్యూటీ నిర్వహణ లో అగ్ర కుల అధికారుల వల్ల ఎన్నో అవమానాలను, వివక్ష కు గురై మానసిక వేదనతో ఆత్మహత్య చేసి కోవటం మనం చూసాం. నిన్న గాక మొన్న దళిత ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈ దేశంలో దళితులు, అణగారిన వర్గాలు ఎంతో ఉన్నత చదువులు చదివి ఉన్నత మైన పదవులలో, సమాజం లో గౌరవంగా జీవిస్తున్నారని, అది ఒక్క రాజ్యాంగం వల్లనే జరిగిందని, బైబిల్, ఖురాన్,భగవద్గీత ల వల్ల కాదనీ అన్నందుకు అతన్ని కూడా



చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. దళితులు ఏ స్థాయిలో ఉన్నా వివక్ష అణచివేత దాడులు మానభంగాలు కేసులు ఇలా మన పైన నిరంతరము జరుగుతూనే ఉన్నాయి అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నానని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం సీనియర్ నాయకులు ఆలూరు గంగాధర జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి గోవిందు రాయదుర్గం తాలూకా అధ్యక్షులు వన్నూరు స్వామి కళ్యాణదుర్గం సీనియర్ నాయకులు ముప్పలకుంట నల్లప్ప శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి. తిప్పేస్వామి. శెట్టూరు మండల ప్రధాన కార్యదర్శి మల్లెల ఉదయ్ కుమార్. గుమ్మగట్ట మండల అధ్యక్షుడు సురేష్ మండల ఉపాధ్యక్షుడు మహేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పేస్వామి సీనియర్ నాయకులు మల్లి. తదితరులు పాల్గొన్నారు

## అనంతలో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ పోస్టర్లు విడుదల



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం.. ఈనెల 12వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి 'ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ' పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంత కామెంట్స్ :

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది. ధనార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారు.

వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైద్యరంగలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు పేద విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసే దిశగా అడుగులు వేశారు.

రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి 7 కళాశాలలు పూర్తి చేశారు. ఐదింట్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయి. 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలు 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తి చేశాం.

రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నా చంద్రబాబుకు పట్టడం లేదు. తన అనుచరులకు కళాశాలలను అప్పగించాలని చూస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా ఉద్యమం' కోటి సంతకాల సేకరణ విజయవంతంగా కొనసాగుతోంది.

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా కోటి సంతకాల సేకరణలో భాగస్వాములు అవుతున్నారు.

ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేక వస్తున్నా ఈ ప్రభుత్వంలో చలనం ఉండడం లేదు. దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తోంది.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తాం.

కూటమి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవడానికి ఈనెల 12వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం.

అనంతపురంలో జిల్లా పరిషత్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించి ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తా.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే నిరసన ర్యాలీల్లో వైసీపీ శ్రేణులతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం

# ల్లాలోని బి.సి. సంక్షేమ శాఖకు సంబంధించిన పథకాలు, మరియు విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష

అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీయుత సత్య నారాయణ గారు ఈరోజు అనంతపురం జిల్లాలోని బి.సి. సంక్షేమ శాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు, పథకాలు, మరియు విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బి.సి. వసతి గృహాలు, మహాత్మా జ్యోతి బాపూలే బి.సి. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందించబడుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, పాఠశాల వాతావరణం, మరియు శిక్షణా కార్యక్రమాల అమలు వంటి అంశాలను సమగ్రంగా చర్చించడం జరిగినది.

ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తగిన పాఠ్య ప్రణాళికలు, అదనపు తరగతులు, మరియు మార్గదర్శక కార్యక్రమాలను నిర్వహించాలని కార్యదర్శి గారు సూచించారు. విద్యార్థుల్లో పోటీ దృక్పథం పెంపొందించడానికి మరియు మానసిక ఉత్సాహం కలిగించడానికి ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి గారు వసతి గృహాల శుభ్రత, భద్రత, నీటి సరఫరా, ఆహార నాణ్యత, మరియు హాజరు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రతి హాస్టల్ వార్డెన్ మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.




అదేవిధంగా, వారు హెడ్క్వార్టర్స్లో విధిగా నివాసం ఉండి, విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని, అనుకోని సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా సంఘటన జరిగినట్లయితే, దానిని వెంటనే పై అధికారులకు నివేదించి, తక్షణ చర్యలు చేపట్టాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీ డి. చంద్రశేఖర్ రాజు గారు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి శ్రీమతి ఖుష్బూ కొఠారి గారు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, మరియు మహాత్మా జ్యోతి బాపూలే బి.సి. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనకదాస జయంతి రాష్ట్ర కార్యక్రమ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

కళ్యాణదుర్గం, నవంబర్ 8 (అనంత ప్రభ)


అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి రాష్ట్ర ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్ లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్ కు శ్రీ భక్త కనకదాస సర్కిల్ గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్ కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి నారా లోకేష్ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి



వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు

- ఆర్టీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ హామీ ఇవ్వడంపై హర్షం
- భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- కురుబ కులస్తులకు వరాలు జల్లు కురిపించారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కోసం కృషి చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కళ్యాణదుర్గం లో జరిగిన భక్త కనకదాసు జయంతి ఉత్సవంలో ఆయన మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, టిడిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప తత్వవేత్త, సంఘసంస్కర్త అయిన కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉంటుందన్నారు. కురుబలు ఆర్థికంగా సామాజికంగా ప్రాధాన్యత కల్పించారన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్రలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని ఆరోజే హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భక్త కనకదాసు రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇస్తామని చెప్పడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారికి మరిన్ని హామీలు ఇచ్చారన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తీవ్రమైన సమస్యగా మారిన సమయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఇప్పుడు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తో పాటు ఆ సంస్థకు మరింత ప్రోత్సాహం ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం సేవ చేసేవారికి, పేదల పక్షాన నిలబడుతుందని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## బెంగుళూరు లోబాడీ బిల్డర్స్ పోటీలో అనంతపురం విద్యార్థి ప్రతిభ

అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం.బెంగుళూరు లోని ప్రతిష్ట అనంతపురం ఎస్. ఆర్. ఐ. టి. ఫైనల్ ఇంజినీరింగ్ చదువుచున్న కే. ఎస్ శాలేం తమ స్వంతంగా ఇండియన్ బాడీ బిల్డర్స్ పొట్టిలో పక్క రాష్టం కర్ణాటక లో ప్రధమ బహుమతిలో విజయం సాధించడం జరిగింది.ఈ పోటీలో మస్కలే మణియ ఇండియా బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో కేవలం 20 వయసు లో రాణించిన అనంతపురం జిల్లా వాసి %ఖ.నా%. షాలీం రాజు. ఒక పర్సనల్ ట్రైనర్ మరియు సరియైన వసతలు లేకపోయినా తమ లక్ష్యం లేని జీవితం వ్యర్థం ఆత్మ విశ్వాసమే అసలైన ఆయుధం అని దృఢయమయినా సంకల్పం తో తన సొంత కష్టం తో కాంశ్య బహుమతి గెలిచినా అనంతపురం యువ కెరటం మరియు నేటి యువతకి స్ఫూర్తి నింపిన కే. ఎస్.షాలేం రాజు ( కాల).జిల్లా వాసులకు కీర్తి ప్రతిష్టలు



తెచ్చినందుకు కుటుంబ సభ్యులు మరియు తవ–ంతో పాటు చదువుకున్న విద్యార్థులు సంతోషం వెక్త పరిచిన్నారు. ఈ సమావేశంలో కి. శే. కొట్టాల సదర్శన్ బాబు (కే. ఎస్. బాబు మాదిగ )ద్వితీయ తమ్ముడు కుమారుడు కే. ఎస్. శాలేం మరియు కే. ఎస్. సువార్ధన్ రాజు. త్యాగరాజు. పులి. రంగస్వామి వీరి విజయం మన రాష్ట్ర ప్రజలకు అంకితం అంటూ పత్రిక ముంకంగా కే. ఎస్.సువార్ధన్ రాజు తెలిపారు.

# ఏపీ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ పి మౌలాలి



యాడికి, నవంబర్ 8(అనంత ప్రభ)

గుంతకల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియను గుంతకల్ డివిజన్ యూనిట్ ఎన్నికల అధికారి పర్యవేక్షనలో యాడికి మండలం నిట్టూరు గ్రామ సర్వేయర్ ఎస్ పి మౌలాలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మౌలాలికి అభినందనలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సమావేశంలో పలు మండలాల సర్వేయర్లు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు

# యాడికి గ్రామపంచాయతీ శానిటరీ మేస్త్రి దాసు కన్నుమూత





యాడికి, నవంబర్ 8 (అనంత ప్రభ)

యాడికి గ్రామపంచాయతీ శానిటరీ మేస్త్రి బత్తల దాసు (38) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. దాసు మృతి చెందిన విషయం తెలుసుకొన్న టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, యాడికి సర్పంచ్ పందు అనురాధ, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, పంచాయతీ సిబ్బంది తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మృతుడు దాసుకు భార్య, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. గ్రామ ప్రజలు, సహోద్యోగులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు

# ఆదోని భాష్యం -2 పాఠశాలలో వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు



ఆదోని, నవంబర్ 8 (అనంత ప్రభ)

వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా శుక్రవారం భాష్యం స్కూళ్లలో ప్రత్యేకంగా నిర్వహించడం జరిగింది ప్రిన్సిపల్ రవి ప్రకాష్ సార్ మాట్లాడుతూ 1876లో ఆయన డిస్టిక్ కలెక్టర్ గా పని చేస్తున్నప్పుడు, హుగ్లీ నది ఒడ్డున ఉన్న చిన్ సురాలోని ఈ వందేమాతరం రాసే ఆలోచన ఆయనకు వచ్చిందంట. 1923లో అప్పటి పరిపాలనలో ఏఐసీసీ సమావేశంలో నిర్వహించింది సమావేశంలో వందేమాతరం గీతం పూర్తిగా పాడకుండా అవమానించి అక్కడి నుంచి విభజన రాజకీయాలు ప్రారంభించారు ప్రజల మధ్య చిచ్చు పెట్టి అబద్ధం గడుపుకుంటూ వస్తుందన్నారు దీంతో అదే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రజల మధ్య ఐక్యతను అనురాగాల ఆప్యాయతను పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అంజి హెచ్ఎం మహేశ్వరి, పి.టి మాస్టర్ బలరాం మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

# కనకదాసు నూతన దేవాలయం ప్రారంభోత్సవం



ఆదోని, నవంబర్ 8 (అనంత ప్రభ)

ఆదోని మండలం పరిధిలో పెద్ద తుంబలం గ్రామం నందు శ్రీ కనకదాసు నూతన దేవాలయం ప్రారంభం శ్రీ రామ దేవాలయం గుడి దగ్గర నుంచి శ్రీ కనక దాసు చిత్రపటం రథోత్సవం పూర్ణకుంభాల, మేళతాళాలు, డోలు డ్రమ్ముసులతో శ్రీ కనకదాసు దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించడం అయినది అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో పెద్ద తుంబలం ఎస్ఐ మల్లికార్జున అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజ్ గౌడ్ మండల అధ్యక్షుడు కురువ వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు విశ్వనాథ్ కొండారెడ్డి నర్సిరెడ్డి జిట్టప్ప ఈరన్న శ్రీనివాసులు శంకరయ్య వీరేష్ హుస్సేనే ఆలయ కమిటీ పెద్దలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు


# పిల్లలను మైదానాల్లోకి తీసుకెళ్లండి



యాడికి, నవంబర్ 8(అనంత ప్రభ)

ఇటీవలి కాలంలో పిల్లల బాల్యం మైదానాల బదులు మొబైల్ స్క్రీన్‌లలో బంధించబడింది. పాఠశాలల తర్వాత బయట ఆటల కంటే వీడియో గేమ్స్, యూట్యూబ్, సోషల్ మీడియా పిల్లల ప్రధాన వినోదాలుగా మారిపోయాయి. ఈ మార్పు కేవలం వినోదపు అలవాట్ల మార్పు కాదు, ఇది వారి శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలకు తీవ్రమైన సవాల్. క్రీడలు పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి పిల్లవాడు గొప్ప క్రీడాకారుడిగా ఎదగకపోయినా, క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమన్వయం, స్థిరత్వం, సహనం, శ్రమకు గౌరవం వంటి విలువలను తప్పక నేర్చుకుంటాడు. మైదానాల్లో ఆడే ఆటలు వారికి టీమ్‌వర్క్ నేర్పుతాయి, ఓటమిని అంగీకరించడం, విజయాన్ని వినయంగా స్వీకరించడం వంటి జీవిత పాఠాలను అందిస్తాయి. దురదృష్టవశాత్తు, ఆధునిక జీవనశైలిలో తల్లిదండ్రులు కూడా పిల్లలను ఎక్కువగా చదువుపై మాత్రమే దృష్టి పెట్టమని ప్రోత్సహిస్తున్నారు. అధిక మార్కులు కంటే ఆరోగ్యకరమైన మనసు, దృఢమైన శరీరం పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది. పాఠశాలలు, తల్లిదండ్రులు, సమాజం కలిసి పిల్లల కోసం సురక్షితమైన ఆటస్థలాలు, క్రీడా అవకాశాలు కల్పించాలి. పిల్లలు తిరిగి మైదానాల్లో పరిగెత్తే రోజే, మన సమాజం ఆరోగ్యంగా, ఉత్సాహంగా మారుతుంది. మనం పిల్లలను మొబైల్ నుండి మైదానాల్లోకి తీసుకెళ్దాం. మైదానం పిల్లల భవిష్యత్తు నిర్మించే మొదటి పాఠశాల అవుతుంది

# ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుక




కూడేరు, నవంబర్ 8 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో శనివారం రోజున స్థానిక పెద్దలు, గ్రామ ప్రజలు అందరూ కలిసిమెలిసి శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధుల గుండా తప్పెట్లు మంగళ వాయిద్యాలతో నడుమ భక్తుశ్రద్ధలతో ప్రజల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అందరికీ ఆదర్శ దైవం, మహాకవి , తత్వవేత్త సామాజిక సంస్కర్త , మానవతా విలువలతో పాటు సమానత్వాన్ని బోధించిన మహా గొప్ప మానవతా మూర్తి, సమాజాన్ని భక్త మార్గం వైపు నడిపించిన మహా గొప్ప గురువు శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకను చోళస-ముద్రం లో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ భక్తి కనకదాసు వేడుకల్లో స్థానిక కురుబ మల్లికార్జున, నాగభూషణ కొన్ని అనివార్య కారణాల వలన కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొనలేకపోయినట్లు కురుబ మల్లికార్జున తెలియజేశారు

# 13 న బీసీ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి




శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య డిమాండ్ అనంతపురం ఆదరణ పథకం క్రింద అర్హులైన చేతి వృత్తి దారులందరికి కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా లను జయప్రదం చెయ్యాలని చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య డిమాండ్ శనివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ బిసి కార్పొరేషన్ నుంచి బిసి లకు ఆదరణ కరువైందన్నారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంలు కావస-్తున్నప్పటికీ గత ఆరు నెలల కిందట బీసీ కార్పొరేషన్ల ద్వారా బీసీలకు ఉపాధి కోసం పండ్ల వ్యాపారం, పాల వ్యాపారం, గొర్రెలమేకల పెంపకం,కోళ్ల ఫారం, బట్టల దుకాణం, కిరాణాదుకాణం, సెంట్రింగ్ మిల్లర్స్ వంటి తదితర చిరు వ్యాపారాల చేతి వృత్తి దారులకు 1.75 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ఇంటర్వ్యూలు పూర్తయినప్పటికీ నేటికీ కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయకపోవడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం పై ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న వెనుకబడిన తరగతుల చేతి వృత్తిదారుల ఇప్పటి కయినా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి తరపున టీడీపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఎంతో ఆశతో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న పేద బీసీ లందరికీ రుణాలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకొని బి సి లను ఆదుకోవాలని లేనట్లయితే చేతి వృత్తిదారుల సమాఖ్య తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గొర్లు మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల కోతలయ్య చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు నాయి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి ఈడిగ రఘు నాయి బ్రాహ్మ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు విశ్వబ్రాహ్మణ లక్ష్మీనారాయణ వడ్డే ఆనందు నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# 19వారాలు పూర్తి చేసుకున్న శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి అన్నదాన కార్యక్రమం



శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి 19శనివారం పూర్తి చేసుకున్న క్రాస్ లో సింగనమల,సింగనమల నియోజకవర్గ స్వామి వారి భక్తులు ప్రజల ఆశీస్సులతో 19వారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారి భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు జె రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు అన్నదానానికి స్వామి భక్తులు ఇంటి దేవుడైన వంటి శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాత బాల రామాంజనేయులు నంద్యాల ఇన్స్పెక్టర్ నంద్యాల సీసీఎస్ స్వామివారి భక్తిశ్రద్ధలతో బాల రామాంజనేయులు యాదవ్ వారు కుటుంబ సభ్యులు సమేతంగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి సన్నిధిలో శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు స్వామి వారి జ్ఞాపకార్థం 19వ శనివారం అన్నదాన తాత బాల రామాంజనేయులు సబ్ ఇన్స్పెక్టర్ నంద్యాల సీ-సీఎస్ ,కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ స్వామివారి భక్తులందరికీ వారికి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామివారి ఇరువురి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమానికి 19 వరాలు. స్వామివారి భక్తుడు అన్నదనానికి, గోవిందరాయునిపేట ఏ కుల కూరగాయలు మండి అది కూరగాయలు, అందిస్తున్నారు అలాగే అనంతపురం భాస్కర్ రాయల్ మండివారు పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు, అందించారు, స్వామివారి భక్తులు గా సహకరించినందుకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం

అన్నదానానికి కార్యక్రమంలో పాల్గొన్నారు అయ్యప్ప స్వాములు శివ స్వాములు వెంకట్రాం స్వామి భవాని స్వామి భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు రామ్ చరణ్ యాదవ్ అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్యక్రమంలో పాల్గొన్నార చిన్నప్ప యాదవ్, రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పెద్ద వెంకటప్ప, శిక్షావలి, ఆది, మధు, కృష్ణ, అనిల్ కరెంట్, రుషింగు, నల్లప్ప,సింగనమల శివపురం , బండమీదపల్లి చక్కరాయిపేట, పెద్దమట్లగుంది నాయనవారిపల్లి సులకం చెరువు, గోవిందరాయునిపేట ,,శోధన పల్లి పోతురాజు కాలవ , జూలా కాలవ అనేక మండల జిల్లా రాష్ట్ర అనేక రాష్ట్రాలు వారు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వామివారి సన్నిధిలో దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రిగా లోకేష్ అన్నను చూడబోతున్నాం - బి.ఎం.నాదల్




రాయదుర్గం, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శ్రీ కనకదాసు జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో లోకేష్ అన్న పర్యటన సందర్భంగా రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు తెలుగుదేశం నాయకులు బి ఎం నాదల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో నారా లోకేష్ అన్నగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చూడబోతున్నామని . దేశ చరిత్రలో నారా చంద్రబాబు గారు గొప్ప నాయకుడుగా నిలిచిపోతారని భవిష్యత్తు చెప్పారు. లోకేష్ అన్న సుదీర్ఘ పాదయాత్రలో యువత కు ఉద్యోగ కష్టాలు చూశారని. శంఖారావం వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారని . ప్రజలు నారా చంద్రబాబునాయుడు గారి కష్టాన్ని చూసి రాష్ట్ర ప్రజలు లోకేష్ అన్నను ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అన్నారు.

# కనకదాసు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

కనకదాసు జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం మండల కేంద్రంలో కనకదాసు జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారా లోకేష్ పాల్గొన్న కార్యక్రమంలో సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ.అనంతపురం గౌరవ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సింగనమల ద్వి సభ్య కమిటీ సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నర్సా నాయుడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి.సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ గోరంట్ల మారుతి నాయుడు మాసుల చంద్రమోహన్ కొయ్యగూరపెద్దన్న డేగల హరి తదితరులు పాల్గొన్నారు

# నారా లోకేష్ ని కలిసిన సింగనమల నియోజకవర్గం ఎక్స్ జెడ్పిటిసి శాలినీ చితంబరీ దొర




శింగనమల, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గ నియోజకవర్గంలో విద్యాశాఖ మంత్రిని నారా లోకేష్ సింగనమల నియోజకవర్గం ఎక్స్ జెడ్పిటిసి శాలినీ చితంబరీ దొర కలవడం జరిగింది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విడపనకల్లులో కడ్లే గౌరమ్మ రథోత్సవం సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు



అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రథోత్సవం ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్న విడపనకల్లు పోలీసులు ఆంధ్ర, కర్నాటక సరిహద్దు ప్రాంతం కావడంతో విడపనకల్లు కడ్లే గౌరమ్మ రథోత్సవానికి భారీగా తరలి వచ్చిన ప్రజలు అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకున్న ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు జనం అధికంగా గుమిగూడటంతో దొంగతనాలు లేకుండా పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు

# రాయలసీమ పశ్చిమ గ్రాడ్యుయేట్ యమ్. యల్. సి.తప్పి పోయిన్నారు.




అనంతపురం, నవంబర్ 8 (అనంత ప్రభ)

అనంతపురం శనివారం ప్రెషక్లబ్ నందు ఆర్. ఈ. యఫ్ అధ్యక్షులు పోతుల నాగరాజుమీడియా తో మాట్లాడుతూ రాయలసీమ పశ్చిమ గ్రాడ్యుయేట్ యమ్. యల్. సి.గెలిచినప్పటి నుండి రాజకీయ నాయకుల సంకలు రాజకీయ నాయకుల సంక నాకడం తప్ప వేరే పని లేదని రాజకీయ నాయకులకు ఊడిగం చేసేందుకు ఉద్యోగులు నిన్ను గెలిపించిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు అంతేకాకుండా ఉద్యోగులపై ఏసీబీ రైడ్లు చేస్తున్నారు.కానీ రాజకీయ నాయకుల పై ఎందుకు ఏసీబీ ఏసీబీ రైడ్లు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. నిరుద్యోగులు డిగ్రీ హోల్డర్లు ఎంప్లాయిస్ గ్రాడ్యుయేట్ యమ్. యల్. సి ఎలక్షన్లలో ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్సీ ఎంప్లాయిస్ బాగోగులు చూసుకోకుండా రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతుండడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా గ్రాడ్యుయేట్ యమ్. యల్. సి పని తీరు మార్చుకోకుంటే రావో ఎలక్షన్లలో నేనే స్వయంగా పోటీ చేస్తానని మీడియా ముఖంగా పేర్కొన్నారు

AP 4PG 09 11 2025 SUNDAY qxp_Layout 1 09-11-2025 06:01 AM Page 3






# కనగాపల్లి యమ్. ఆర్. ఓ. భూకబ్జా దారులకే పెత్తనం

కనిగానపల్లి, నవంబర్ 8 (అనంత ప్రభ)

చంద్ర చార్లఫ్ శ్రీ సత్య సాయి జిల్లా దాదులూరు రెవెన్యూ చంద్ర చర్ల గ్రామంలో రాయపాటి శ్రీరాములైన వ్యక్తి భూ దందాలకు మారుపేరు ఇది రాయపాటి శ్రీరాములు మరియు వారి ఫ్యామిలీ యొక్క నాలుగు సర్వే నెంబర్ల ఆధారంతో తన భూమి రికార్డులు సేకరించి మీడియాలో ప్రవేశపెట్టి చెప్పగా ఎమ్మార్వో అందుకు స్పందించి తనకు నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినా కూడా తను రిపోర్టు ఇవ్వకుండా కొంతమంది వ్యక్తులతో బెదిరిస్తూ భూ దందా గిరి చేస్తున్నాడు ఎందుకు సంబంధించిన సర్వే నెంబర్లు అందులో ఏం చేశారు అని వివరించాము 1) 393 సర్వే నెంబర్లు భూమిలో ఉన్న వాళ్లకి తెలియకుండా తను సబ్ డివిజన్ చేపించి ఉన్న భూమి కంటే ఎక్కువ ఆన్లైన్ రికార్డులు చేశారు. ఇందులో హెల్సీ కెనాల్ పోయినది కెనాల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు పీజీర్స్ కి కెనాల్ ఇరువైపులా కెనాల్ రోడ్డు ఉంటాదని అది గవర్నమెంట్ వాహనాలతో పాటు అందరూ వెళ్లచ్చని రిపోర్ట్ ఇచ్చారు కానీ రాయపాటి శ్రీరాములు ఎవరిని కూడా వెళ్ళనీయకుండా రోడ్డుని పొలం గా మార్చారు దీనికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము 2) 399 సర్వే నెంబర్లు భూమి మీద ఉన్న వాళ్ళకి తెలియకుండా సబ్ డివిజన్లో పాలుపంచుకొని సబ్డివిజన్ చేశాక వచ్చిన నెంబర్లో ఉన్న భూమి కన్నా ఎక్కువ ఆన్లైన్ రికార్డు చేశారు 3) 446-5 సర్వే నెంబర్ లో డి పట్టా రుద్దుకొని దాదులూరు గ్రామం దగ్గర ఉన్న వంకని భూమిక మరిచి ఆన్లైన్ రీ కార్డు చేయించుకున్నారు 4) 404 – 2%జు% సర్వే నెంబర్ లో ల్యాండ్ లేకపోక అది కూడా దాదులూరు సచివాలయం ముందు ఆన్లైన్ రికార్డులు ఎక్కించారు. ఈ యొక్క నాలుగు సర్వే నెంబర్లు రిపోర్టు రెవెన్యూ వారికి సమర్పించిన రెవెన్యూ వాళ్లు రాయపాటి శ్రీరాములు నోటీస్ ఇచ్చారు కానీ రాయపాటి శ్రీరాములు రిపోర్టు ఇవ్వకుండా కొంతమంది లోకల్ పొలిటికల్ లీడర్ తోను మరియు కొంతమంది రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్ళతోనో కుంభకై రిపోర్ట్ ఇవ్వలేదు. రాయపాటి శ్రీరాములు అనే వ్యక్తి అన్ని పార్టీలో వాళ్లతోను లింకు పెట్టుకొని చేస్తున్నారు కనుక దీనిపై ఆర్డిఓ గారు జాయింట్ కలెక్టర్ గారు మరియు కనగానపల్లి ఎమ్మార్వో ప్రసాద్ మండల సర్వేర్ గారు తో పాటు కూటమి ప్రభుత్వం శ్రీ పరిటాల సునీతమ్మ ఎమ్మెల్యే గారిని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# కలుపు మందుతో పంటకు దెబ్బ

గార్లదిన్నె, నవంబర్ 8 (అనంత ప్రభ)

గార్లదిన్నె: చీనీలో కలుపు నివారణ కోసం విపరీతంగా మందులు వాడితే పంట దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. చీనీ తోటల స్థితిగతులు, రైతుల ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అనుబంధంగా నాగపూర్‌లోని చీనీ, నిమ్మ పరిశోధన కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు సీనియర్ సైంటిస్ట్ ఏకే దాస్, ఎంటమాలాజీ శాస్త్రవేత్త నవీన్ శుక్రవారం ముకుందాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోలిక్ ఆదేశాల ప్రకారం క్లీన్ ప్లాంట్స్, వైరస్ రహిత మొక్కలను రైతులకు అందుబాటులో తీసుకువచ్చేందుకు అధ్యయనం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇక్కడి చీనీ పంటల ఆకులను సేకరించి నాగపూర్ రిజిస్ట్రేషన్ ల్యాబ్‌కు పంపించామన్నారు. అలాగే రైతులు పంటలో కలుపు నివారణ కోసం మందులు విపరీతంగా వాడటం వల్ల తోటలు దెబ్బతింటున్నాయని గుర్తించామన్నారు. కలుపు నివారణ కోసం పట్టలు వాడితే సరిపోతుందన్నారు. చీనీ సాగులో రంగపూర్ అంట్ల మొక్కలు మాత్రమే నాటడం వల్ల, చీడ, పీడలు తక్కువగా ఉంటాయన్నారు. అనంతరం రైతుల సమక్షంలో కలుపు నివారణ పట్టలు చీనీ చెట్లకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనంతపురం రూరల్ ఉద్యాన శాఖ అధికారి రత్నకుమార్, గ్రామ రైతులు నారపరెడ్డి, పరంధామ, రామ్మోహన్‌రెడ్డి, పరమేష్‌రెడ్డి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే




రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహాలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.



నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు – పదిహేను**
**జీడిపప్పులు – పది, పిస్తా పప్పులు – పది**
**గుమ్మడి గింజలు – మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు – పది**
**నువ్వులు – నాలుగు స్పూన్లు, బెల్లం తురుము – ఒక కప్పు**
**నీళ్లు – సరిపడా, నెయ్యి – ఒక చెంచా**


కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com